వైఎస్ఆర్ కడప

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 10 ఏప్రిల్ 2026




## చత్రపతి శివాజీ విగ్రహానికి ఘనంగా స్వాగతం..

**ముద్దనూరు,ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని ఈనెల 13వ తేదీ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఆవిష్కరిస్తున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని కర్ణాటక రాష్ట్రం బెలగాం ప్రాంతంలో నిర్మించి తీసుకువస్తున్న సందర్భంగా గురువారం మండలంలోని ఉమ్మారెడ్డి పల్లె క్రాస్ వద్ద నుంచి ముద్దనూరు పట్టణం లోని నాలుగు రోడ్ల కూడలి వరకు మండల విశ్వా హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా పూల వర్షంతో స్వాగతం పలికారు. చత్రపతి శివాజీ మహారాజ్, జై భవాని అంటూ నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జనాభా లెక్కల సేకరణపై 3 రోజుల శిక్షణా కార్యక్రమం

**బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనాభా లెక్కల సేకరణపై మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని తహసిల్దార్ కార్తీక్,ఎంపీడీవో రామచంద్రారెడ్డి లు ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చేయవలసిన పనుల గురించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




### రాజంపేట నియోజకవర్గంలో

# ప్రతినెలా వైద్య శిబిరం

### ఈనెల 16వ తేదీన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం... టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

**రాజంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రాజంపేట నియోజకవర్గం లోని ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఇకనుంచి ప్రతినెల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 16న ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం అన్న కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలో అందించేందుకు రేడియంట్ వరల్డ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేదిన ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని, ప్రజలకు రవాణా సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. అంతేకాకుండా వైద్య శిబిరం భోజన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు. యువత ద్వారా అనేక సాఫ్ట్వేర్ కంపెనీల సహకారంతో రాజంపేటలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక జాబ్ మేళాలను ప్రతినెల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రేవూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

### పౌరసేవల పరిష్కారం కోసం

## ప్రతి శుక్రవారం ఓపెన్ ఫోరం

### జిల్లా కలెక్టర్ మరియు కడప నగరపాలక ప్రత్యేక అధికారి శ్రీధర్ చెరుకూరి

**కడప, ఏప్రిల్ 09 ప్రభాతవార్త :**



కడప నగరపాలక పరిధిలో పౌర సేవలను పారదర్శకంగా అమలు చేయడం, సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం కోసం వారంలో ఒకరోజు (శుక్రవారం)ఓపెన్ ఫోరం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు కడప నగర పాలక ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం కడప నగర పాలక ప్రత్యేక అధికారి వారు కడప మున్సిపల్ కమిషనర్, కడప ఆర్డీవోకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందించడం, పౌర సేవలు పొందడంలో ఇబ్బందులను, సమస్యలను వేగంగా పరిష్కరించడం కోసం వారంలో ఒకరోజు (శుక్రవారం) ఓపెన్ ఫోరం నిర్వహించాలన్నారు. ఓపెన్ ఫోరం లో భాగంగా భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ అనుమతులు, ఆమోదం, బిపిఎస్, ఎల్ఆర్ఎస్ సంబంధించి పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. కడప నగరపాలక కమిషనర్ ఆధ్వర్యంలో కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి పెండింగ్ దరఖాస్తులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఓపెన్ ఫోరం కార్యక్రమంలో సంబంధిత అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని, పెండింగ్ దరఖాస్తులు అన్నింటి పైన పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేయాలన్నారు. ఇదే సమయంలో దరఖాస్తుదారులు, పౌరులు, డెవలపర్లు, లైసెన్స్ పొందిన సర్వేయర్లు, ఇతర భాగస్వాములను ఓపెన్ ఫారం లో భాగస్వాములు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి శుక్రవారం కడప మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించామని ఆ ప్రకటన లో తెలిపారు.

## బ్రహ్మం సాగర్ నీటిని ఆర్టీపీపీకి నిలిపివేతపై సీఎం కీలక నిర్ణయం

**బద్వేలు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

బద్వేల్ నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బ్రహ్మం సాగర్ ప్రాజెక్ట్ నుంచి ఆర్టీపీపీకి వెళ్తున్న నీటి సరఫరాను నిలిపివేయాలని చేసిన విజ్ఞప్తిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించి ఆదేశాలు జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ చేసిన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం బ్రహ్మం సాగర్ నుంచి సుమారు 1.50 టీఎంసీల నీటిని 95 కిలోమీటర్ల దూరంలోని ఆర్టీపీపీకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తరలిస్తుండగా, దీని వల్ల బద్వేల్ ప్రాంతంలో తాగునీటి కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఇకపై ఆర్టీపీపీ అవసరాల కోసం గండికోట రిజర్వాయర్ లేదా మైలవరం డ్యామ్ నుంచి నీటిని కేటాయించే దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ నిర్ణయంపై బద్వేల్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ కె. రితేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, రైతులకు ఇది పెద్ద ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు. ప్రజల సాగునీటి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.



### గుర్తు తెలియని వ్యక్తిని

## చంపి కాల్చి పడేశారు

**బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

మండలంలో రేకులకుంట పంచాయితీ లో బసాపురం టోల్ ప్లాజా సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ లో గుర్తుతెలియని పురుషుడిని సుమారు ఐదు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు శవాన్ని కాల్చి పడవేసి వెళ్లినట్లు గుర్తించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నా రూరల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ సబ్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ పరిశీలించగా శవం పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉండటం ఆనవాళ్లు బట్టి 40 నుండి 45 సంవత్సరాల మగ వ్యక్తి అని లుంగీ కట్టుకున్నడని అన్నవాళ్లు గుర్తించి బ్రహ్మంగారిమఠం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని, పూర్తిగా కాలి పోవడం పోస్ట్ మార్టం అక్కడే నిర్వహించాలి కాబట్టి డాక్టర్ లేకపోవడం తో శుక్రవారం చేపడతామని పోలీసులు తెలిపారు.



## వైభవోపేతం శ్రీ రామలింగేశ్వర రథోత్సవం

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

పట్టణంలోని పెన్నా నది తీరాన, సాక్షాత్తు శ్రీ రామచంద్రునిచే ప్రతిష్ఠితమైన శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముందుగా ఉదయం ఆలయ మూలవిరాట్టులకప అభిషేకాలు, హోమం, కలశ పూజ జరిగాయి. అనంతరం ఉదయం 9 గంటల నుంచి స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై రామేశ్వరం పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ఎంతో పవిత్రమైన తేరు (తేరు తిరుణాల) రోజు మధ్యాహ్నం 12 గంటలకు దేవస్థానం వద్ద అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 4 వేల మంది భక్తులు పాల్గొన్నారు. కాగా ఆలయ ఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రథోత్సవంలో ప్రత్యేక డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు.



## టీనేజ్ గర్భాల నివారణపై వర్క్‌షాప్



**రాజంపేట, ఏప్రిల్ 09, ప్రభాతవార్త**

బెటి బచావ్ బెటి పఢావ్ పథకం లో భాగంగా టీనేజ్ గర్భాల నివారణపై రాజంపేట రెవెన్యూ డివిజన్ స్థాయి వర్క్‌షాప్ కమ్ కన్వర్జెన్స్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించబడింది. బాలికల సంరక్షణ, విద్య, టీనేజ్ గర్భాలు, బాల్య వివాహాల నివారణ మరియు తల్లి పాల బ్యాంకు సంబంధించిన అవగాహన కార్యక్రమం రాజంపేట సబ్ డివిజన్‌లోని ఆర్డీఓ కార్యాలయం, పీజీఆర్ఎస్ హాల్‌లో ఈరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్‌గా హెచ్.ఎస్. భవాన్, సబ్ కలెక్టర్, రాజంపేట వ్యవహరించారు. స్పెషల్ గెస్ట్‌గా రామాదేవి, డి.డబ్ల్యూసి.డబ్ల్యూ ఈఓ, వైఎస్ఆర్ కడప జిల్లా పాల్గొన్నారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని విద్య, పోలీసు, పంచాయతీరాజ్ సంస్థలు (పీఆర్ఐలు), వైద్యం మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల మండల స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, సీడీపీఓలు, ఎంఈఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మెడికల్ అధికారులు, మహిళా పోలీసు, ఎన్‌జీఓలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో అన్ని శాఖల అధికారులతో గ్రూప్ డిస్కషన్లు నిర్వహించి, రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో టీనేజ్ గర్భాల నివారణకు 3 నెలల (ఏప్రిల్‌జూన్ 2026) వివరణాత్మక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భాలు నివారణకు అంతర్ శాఖా సమన్వయం, మానిటరింగ్, రిపోర్టింగ్ వ్యవస్థలు, చట్టపరమైన చర్యలు (ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, మరియు బాలికల విద్యా సంరక్షణపై ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమంలో టీనేజ్ గర్భాల నివారణ అవగాహనపై పోస్టర్లు విడుదల చేయబడ్డాయి. అంతేకాకుండా న్యూ రిమ్స్ కడపలో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంకుకు తల్లులు స్వచ్ఛందంగా పాల దానం చేయడం ద్వారా అకాల పుట్టిన శిశువులు, తక్కువ బరువు శిశువులు, తల్లి పాలు లభించని శిశువులకు సహాయం అందించాలని స్పెషల్ సెషన్‌లో అవగాహన కల్పించారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**దువ్వూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

వాహనదారులు అలాగే ప్రజలు తప్పకుండా వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ ధనుంజయుడు అన్నారు. గురువారం జాతీయ రహదారి అయిన ఇడమడక చెక్ పోస్ట్ వద్ద వివిధ రకాల వాహనదారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లతో మాట్లాడుతూ రోడ్లు క్రాసింగ్ చేసే సమయంలోను నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు అన్నారు. రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తగా దాటాలని సూచించారు. ఈ నిబంధనలు పాటించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### కన్నీరు మున్నిరుగా విలపిస్తున్న కుటుంబీకులు

**వేంపల్లి :ఏప్రిల్:09 ప్రభాత వార్త**



చక్రాయపేట మండలంలో కొండప్ప గారి పల్లి క్రాస్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. గురువారము ఉదయం రాయచోటికి వెళ్తుండగా రెండు స్కూటీలు ఢీకొన్నాయి. రాయచోటికి వారి పనులు నిమిత్తము వెళుతుండగా గాలివీడు క్రాస్ వద్ద లారీని ఓవర్టేక్ చేయబోయి ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రాయచోటి తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ కుందా శేఖర్ తోపాటు చిలేకంపల్లి గ్రామం నారపరెడ్డి పల్లె కు చెందిన మోరం నాగిరెడ్డి అనే వ్యక్తి కూడా మృతి చెందాడు. మృతదేహాలను వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృత దేహాల వద్ద కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తులు చనిపోవడంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గాలివీడు క్రాస్ వద్ద రెండు స్కూటీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

## భూసేకరణపై క్షేత్ర పరిశీలన

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

ఎన్‌హెచ్ 440 విస్తీర్ణం 9.05 ఎకరాల భూమికి సంబంధించి గురువారం భూసేకరణ మరియు కడప టు పులివెందుల ఫోర్ లైన్‌కు సంబంధించి భూ సేకరణ విషయమై క్షేత్ర పరిశీలన నిమిత్తం కడప రెవెన్యూ డివిజనల్ అధికారి మురళీ, తహసీల్దారు శోభన్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో సహకరించాలి

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణలో బార్లు, వైన్‌షాపుల పాత్ర కీలకమని, నేరాల నియంత్రణకు వారంతా సహకరించాలని ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూకృష్ణ పేర్కొన్నారు. ఎస్పీ షెల్కే నచికేత్ ఆదేశాల మేరకు గురువారం ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూకృష్ణ పర్యవేక్షణలో ప్రొద్దుటూరు త్రీటౌన్ పరిధిలోని బార్లు, వైన్‌షాపులలో సీఐ రామాంజనేయుడు, ఎస్సై మైనుద్దీన్‌లు తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఏపీ పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని నిరంతరం పని చేసేలా, వీడియో బ్యాకప్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమయ పాలన పాటించి రౌడీ సస్పెక్ట్ షీటర్లు వచ్చినప్పుడు కూడా పోలీసులకు సమాచారమివ్వాలని సీఐ సూచించారు.





## వాహనాలు తనిఖీ చేసిన సీఐ

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

మండలంలోని వెల్లటూరు గ్రామంలో గురువారం పెండ్లిమర్రి సీఐ చల్లని దొర తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన వాహనాలకు సంబంధించిన రికార్డులు సరిగా లేని వాటికి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని లేనిపక్షంలో జరిమానా తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కొత్త పింఛన్లు ఎప్పుడిస్తారు ?

**వేంపల్లె ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

కొత్తగా అర్హులైన వారికి వృద్ధాప్య,వితంతు, దివ్యాంగుల పింఛన్లు ఎప్పుడు ఇస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గురువారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా అర్హులైన కొత్తవారికి వృద్ధాప్య, వితంతు,దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 50 వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. వృద్ధాప్య,వితంతు పింఛన్లు వ్యక్తిగత పెన్షన్లు. కుటుంబ పెన్షన్లు కాదు. కుటుంబంలో ఒకరికే ఇస్తామనడం న్యాయం కాదు. కుటుంబంలో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి ఇవ్వడం న్యాయం అని తులసి రెడ్డి అన్నారు. మే నెల ఒకటో తేదీ నుంచైనా అర్హులైన కొత్తవారికి వృద్ధాప్య,వితంతు, దివ్యాంగుల పెన్షన్లు ఇవ్వాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు ఒక్కొక్క క్వార్టర్ కు 700 కోట్ల రూపాయల చొప్పున 9 టర్లకు కలిపి 6300 కోట్ల రూపాయలు విద్యా దీవెన లేక ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి. అదేవిధంగా ఏడాదికి 1100 కోట్ల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలకు కలిసి 2,200 కోట్ల రూపాయలు వసతి దీవెన బకాయిలు ఉన్నాయి. రెండింటికి కలిపి 8500 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక, కళాశాలలను నిర్వహించలేక కళాశాల యాజమాన్యాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వని కారణంగా విద్యార్థులు పై చదువులకు పోలేక, ఉద్యోగాన్వేషణ చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా విద్యా దీవెన, వసతి దీవెన పథకాల కింద పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల రూపాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవాలి**

ఈ రబీ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 12,07,500 ఎకరాలలో రైతులు మొక్కజొన్న పంట వేశారు. దాదాపు37.61 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. ఒక్కొక్క ఎకరాకు రైతుకు 50 వేల రూపాయల నుంచి 70 వేల రూపాయల వరకు ఖర్చయింది. క్వింటాలుకు 2400 రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించింది. కానీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీనివలన క్వింటాలకు 1500 రూపాయలు చొప్పున రైతులు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ఒక్కొక్క క్వింటాల్ మీద రైతులు 900 రూపాయలు నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము మీనమేషాలు లెక్కిస్తూ, నిమ్మకు నీరె త్తినట్లు, ఉలుకు పలుకు లేకుండా ఉంది. మార్క్ఫెడ్ ద్వారా వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలకు 2400 రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు చేరాలి

**అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం... పులివెందులలో టీడీపీ సమీక్షా సమావేశంలో బీటెక్ రవి**

**పులివెందుల ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేరాలి అని, నియోజక వర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని నియోజక వర్గ ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో గురువారం ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆయన క్యాడర్కు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించి, స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని పిలుపుని చ్చారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈసమావేశం లో మండల ఇంచార్జి లు , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిటెక్ రవి

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కొండంత భరోసా

**పులివెందుల ఏప్రిల్ 9, ప్రభాతవార్త :**

పులివెందుల నియోజకవర్గంలోని 48 మంది బాధితులకు మంజూరైన రూ. 68,99,628/ (అరవై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు) విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుంగభద్ర ప్రాజెక్టు హెచ్ఎల్సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పంపిణీ చేశారు. గురువారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దకొడుకులా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి సిఫార్సుతో బాధితులకు ఈ ఆర్థిక సాయం అందిందని తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి పేదవాడిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. తమకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబుకి, బీటెక్ రవికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధి దారులతో మారెడ్డి జోగిరెడ్డి

# ఘనంగా యేని మీద గంగమ్మ స్వామి ప్రతిష్ట వేడుకలు



ఎంపీ కి.స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు



గంగమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ

**పులివెందుల ఏప్రిల్ 9, ప్రభాత వార్త :**

బిదినంచర్ల, చర్లోపల్లి, బోనాల, అంకేవారిపల్లి గ్రామాల సరిహద్దులలో ఏర్పాటు చేసిన శ్రీ యేని మీద గంగమ్మ" స్వామి ప్రతిష్ట కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలతో కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతిని ధులు, నాలుగు గ్రామాల భక్తులు భారీగా పాల్గొన్నారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. అంతకుముందు ఎంపీ అవినాష్ రెడ్డి పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి మరియు సామాజిక కార్యక్రమాలలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆయన పర్యటనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు సహకరించారు.

# వొకేషనల్ విద్యతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు






**బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 9 , ప్రభాతవార్త,**

పట్టణంలోని శ్రీ రాచపూడి నాగభూషణం వొకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ వొకేషనల్ విద్య ద్వారా విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. బద్వేల్ పరిసర ప్రాంతాల్లో వృత్తి విద్యా కోర్సులను అందుబాటులో ఉంచడం ద్వారా ఈ విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు వొకేషనల్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్య హాస్పిటల్ ఎండీ డా. క్రాంతి కుమార్ మాట్లాడుతూ వొకేషనల్ విద్య సేవామార్గమని, సమాజానికి సేవ చేసే అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డా. ఎం. సుబ్బారెడ్డి విలువలతో కూడిన విద్య వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. వై. సరస్వతి, డా. వి. సుమన్, వి. మురళీధర్ రెడ్డి, పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, ప్రిన్సిపాల్ బాల ఓబులేసు, షాహిన, లక్ష్మీదేవి ఈ, డా. అశోక్, గంగరాజు, డా. రామసుధతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల హైస్కూల్లో చమర్తి ఆకస్మిక తనిఖీ

**రాజంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హెచ్చరించారు. గురువారం రాజంపేట పట్టణం గర్ల్స్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి పలు రికార్డులను జగన్ మోహన్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం, వంట ఏజెన్సీ సిబ్బందితో కలిసి వంటగది,పాఠశాల పరిసరాల పరిశుభ్రత చమర్తి తనిఖీ చేశారు.అదేవిధంగా విద్యార్థులతో కలిసి కూర్చొని, మధ్యాహ్నం భోజనానికి స్వయంగా రుచి చూశారు.రోజు భోజనం బాగుంటుందా ? కడుపునిండా మెనూ ప్రకారం అన్నం పెడుతున్నారా? అని విద్యార్థులను చమర్తి అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంపై వంట నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు.పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన,శుచికరమైన ఆహారం అందించడంలో ఎలాంటి అలసత్వం వహించొద్దని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.మొబైల్ ఫోన్స్, టీవీలకు దూరంగా ఉండాలని చమర్తి జగన్ మోహన్ రాజు విద్యార్థులకు సూచించారు.



బాలికలతో కలిసి భోజనం చేస్తున్న జగన్మోహన్ రాజు

## కష్టపడిన వారిని గుర్తించాలనేది
# తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం

**రాజంపేట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని,మీ పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని రాష్ట్రమంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని అభిప్రాయపడ్డారు.మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్ తో మంత్రి లోకేష్ పార్టీ కార్యాలయంలో ఆత్మీయ భేటీ నిర్వహించారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు నాలుగో స్థానంలో నిలిచినందుకు ఎన్టీఆర్ జ్ఞాపకను నారా లోకేష్ అందజేశారు. నారా లోకేష్ నుంచి అవార్డు అనుకోవడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు పేర్కొన్నారు.



## ఇడుపులపాయలో తాగునీటి అంతరాయం

**వేంపల్లె:ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

మండలంలోని ఇడుపులపాయ గ్రామంలో తాగునీటి సరఫరా అంతరాయం కలిగిందని మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి తెలిపారు. పాపాగ్ని నది నుండి గ్రామానికి వచ్చే తాగునీటి పైపు లైన్ దెబ్బతినడంతో ఈ సమస్య ఏర్పడిందని చెప్పారు. ఈ సమస్యను గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ, తక్షణ స్పందన లభించలేదని తెలిపారు. దీనితో పైపు లైన్ మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు, తన ఆధ్వర్యంలో వర్కర్ల ద్వారా పనులు నిర్వహించబడినట్లు తెలిపారు. మరమ్మత్తులు పూర్తికావడంతో ప్రస్తుతం గ్రామంలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడిందని పోతిరెడ్డి చలపతి వెల్లడించారు.



## పురోభివృద్ధిలో పయనిస్తున్న కళాశాల



**వేంపల్లె ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి అకాడమిక్ ఆడిట్ డాక్టర్ వెంకట్రావు ,శ్రీ చిన్న రాయుడుల ఆధ్వర్యంలో జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ సి ఎస్ నాగేంద్ర తెలియజేశారు . ఆడిట్ బృందము అన్ని విభాగాలను సందర్శించి, కళాశాల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, మరికొన్ని విషయాల్లో అభివృద్ధి చెందవలసిందని తెలియజేశారు.కళాశాలకు ఏ గ్రేడ్ ఇవ్వడం పట్ల అధ్యాపక బృందము హర్షము వ్యక్తము చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ .కే .సతీష్, ఐక్య సి,కోఆర్డినేటర్ డాక్టర్ .బి రామకృష్ణ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతకు
# చలివేంద్రాలే చల్లని ఉపశమనం



**పులివెందుల, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని గురువారం కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కేంద్రాలైన వైయస్సార్ సర్కిల్, పార్నపల్లి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాలు ప్రయాణికులు, రోజువారీ కూలీలు, వృద్ధులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నాయి. మండుటెండలో ప్రయాణించే వారికి చల్లని తాగునీరు అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుతున్నట్లు స్థానికులు అభిప్రాయప డుతున్నారు.ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి చలివేంద్రాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో లాడ్జీలపై ఆకస్మిక తనిఖీలు

**బద్వేలు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో బద్వేల్ పట్టణంలోని లాడ్జీలు, డార్మిటరీల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో బద్వేల్ అర్బన్ ఎస్ఐ ఆర్.వి. కొండారెడ్డి సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా లాడ్జీల్లో బస చేస్తున్న వారి వివరాలు, రికార్డులు, సీసీటీవీ కెమెరాల పనితీరు పరిశీలించారు.
అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, ఫింగర్ ప్రింట్ పరికరాలతో వివరాలు సేకరించారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాలని పోలీసులు సూచించారు. సరైన గుర్తింపు పత్రాలు ఉన్నవారికే గదులు ఇవ్వాలని లాడ్జి నిర్వాహకులకు హెచ్చరించారు. ఐపీఎల్ సమయంలో క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలకు సహకరిస్తే నిర్వాహకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.





# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

**అన్నాచెల్లెళ్ల జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం**

**నెలరోజుల పాటు ఉచితంగా మజ్జిగ పంపిణీ**

**ప్రారంభించిన బీజేపీ నాయకులు శశి భూషణ్ రెడ్డి**



**పులివెందుల ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

పులివెందుల పట్టణంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. బండి నాగరత్నమ్మ మరియు వేముల మాజీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి జనార్ధన్ రెడ్డి గారి అన్నాచెల్లెళ్ల జ్ఞాపకార్థంగా ఆరవ సంవత్సరంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విజయ డైరీ నిర్వాహకులు బండి రామకృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు బండి రామ ప్రదీప్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు దాదాపు రూ.3 లక్షల వ్యయంతో గత ఐదు సంవత్సరాలుగా ఈ మజ్జిగ చలివేంద్రాన్ని నిరంతరంగా నిర్వహిస్తు న్నారు. ఈ ఏడాది కూడా నెలరోజుల పాటు ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో రాఘవరెడ్డి, కొండారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, రమణా రెడ్డి, నవీన్, బత్తల పవన్ కుమార్, మణి, శ్రీరాములు, బలపనూరు కృష్ణ, ఉపేంద్ర రెడ్డి, రవీంద్రారెడ్డి, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఎండకాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనాన్ని కలిగిస్తు న్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## వైసీపీ నేతల ఆగ్రహం - పోలీసులకు ఫిర్యాదు



**బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

వైయస్సార్ జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో వైసీపీ నేతల భార్యలు, కుటుంబాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఏబీఎన్ రాధాకృష్ణ పై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్పందించారు. నేతల వ్యక్తిగత జీవితాలను దూషించే విధంగా ప్రచురించిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రాధాకృష్ణ క్షమాపణ చెప్పకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మహిళల గౌరవాన్ని కించపరిచే ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. ఈ నేపథ్యంలో వైసీపీ నాయకులు బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం



**కడప ఏప్రిల్ 09 ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి గారి ఆదేశాల మేరకు ఏప్రిల్ 8 మరియు 9 తేదీలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. ఏప్రిల్ 8, 9 తేదీలలో కడప రిమ్స్ క్యాన్సర్ కేర్ హాస్పిటల్ నందు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఆరోగ్య శాఖ మరియు రిమ్స్ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని 331 వైద్య సేవలను వినియోగించుకున్నారు. వైద్య శిబిరానికి విచ్చేసిన పాత్రికేయులకు రక్తపోటు, గుండె సంబంధిత పరీక్షలు, కంప్లీట్ బ్లడ్ కౌంట్ (సీబీసీ), మూత్ర పరీక్షలు, రక్తంలో చక్కెర స్థాయిలు, కిడ్నీ, లివర్ ఫంక్షన్ టెస్టులు, థైరాయిడ్ పరీక్షల వంటి సాధారణ వైద్య తనిఖీలు నిర్వహించారు.అలాగే అవసరమైన వారికి 2 డి ఎకో, ఎమ్మారై, అల్ట్రా సౌండ్, ఎక్స్రే, పాప్స్మియర్ వంటి అత్యాధునిక వైద్య పరీక్షలు సైతం నిర్వహించారు. రిమ్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులైన జనరల్ ఫిజిషియన్,జనరల్ సర్జన్,గైనకాలజిస్ట్ (స్త్రీ రోగనిపుణుడు) ఆర్థోపెడిక్ (ఎముకల నిపుణుడు) ,చిన్నపిల్లల వైద్యులు పాల్గొని, జర్నలిస్టుల పని ఒత్తిడిని తట్టుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సరైన ఆహార నియమాలపై అవగాహన కల్పించారు.పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. నిరంతరం ప్రజల సమస్యలపై వార్తా సేకరణలో నిమగ్నమై ఉండే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదనే ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న జర్నలిస్టులు, తమ రిపోర్టులను పరిశీలించుకుని తదుపరి సలహాలు పొందేందుకు మరో అవకాశం కల్పించడమైనది. ఏప్రిల్ 10వ తేదీన కూడా సంబంధిత వైద్య నిపుణులు ఉ. 9 గంటల నుండి సా.4 గంటల వరకు అందుబాటులో ఉంటారు. వైద్య పరీక్షలు చేయించుకున్న జర్నలిస్టులందరూ ఉ. 11 గంటల తర్వాత తమ మెడికల్ రిపోర్టులను చూపించుకొని, ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుండి తగిన సలహాలు, సూచనలు మరియు అవసరమైన చికిత్సా విధానాల గురించి తెలుసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రిమ్స్ జిజిహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఆర్ఎంవో డాక్టర్ శ్రీనివాసులు, ఐ పిఆర్ ఏడి బి.పద్మజ,సమాచార శాఖ అధికారులు,రిమ్స్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది వివిధ జర్నలిస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 14వ అంబేద్కర్ జయంతిని వాడవాడలా నిర్వహించాలి

వైసిపి పార్టీ ఆఫీసులో రాష్ట్ర ఎస్సీ సెల్ విలేకరుల సమావేశం



**పీలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని వాల్మీకి పురంలో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి. చిన్న ఎల్లప్ప.. వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి. వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సహాయక కార్యదర్శి రవీంద్ర వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. అలాగే పీలేరు హెడ్ క్వార్టర్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు పిలుపునిచ్చారు వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు . రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా లేదా అని అనుమానాలు కలుగుతున్నాయి ఇలాంటి దాడులు కూటిమ ప్రభుత్వంలో దళితులపై దళిత మహిళలపై చాలా ఘోరంగా జరుగుతున్నాయి దీన్ని వెంటనే అరికట్టకపోతే రాబోవు కాలంలో కూటమి ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని తెలియజేస్తున్నాము, ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు సుధాకర్ వెంకటస్వామి శ్యామల నాగార్జున రఘు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సి సహదేవయ్య విజయ్ కుమార్ ఎం సహదేవయ్య ప్రసాద్ ప్రవీణ్ పాల్గొని కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మండిపడ్డారు.

# క్రీడాకారుడు అభిలాష్‌ను అభినందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ స్థాయి కరాటే క్రీడాకారుడు కవురు అభిలాష్ ను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మల్లెపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. అంతర్జాతీయ స్థాయి కరాటే క్రీడాకారుడు కవురు అభిలాష్, తల్లిదండ్రులు తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రభుత్వ సహాయం కోరుతూ వినతిపత్రాన్ని అందజేసారు. అభిలాష్ అనేక టోర్నమెంట్లలో పాల్గొని పలు పతకాలు సాధించిన విషయాన్ని వివరించి, అతని శిక్షణ, పోటీల కోసం భారీగా ఖర్చు చేసినట్లు తెలిపారు. అతని ప్రతిభను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు, శిక్షణ ఖర్చులకు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి అభిలాష్‌ను అభినందించి, అతని ప్రతిభను ప్రశంసించారు.

# పంచాయతీ కార్యదర్శులకు పే స్కేల్ తగ్గించడం సబబు కాదు

జీవోల పేరుతో నిధుల దోపిడీకి కూటమి సర్కార్ కుట్ర
ఆగ్రహం వ్యక్తం చేసిన స.హ .చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున



**పీలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

ఒకవైపు అధిక పని భారంతో ఒత్తిడిలు చేస్తూ, మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నియమితులైన 8,500 మంది పంచాయితీ కార్యదర్శుల జీతాల్లో కోత విధిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కూటమి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ అక్రమాలపై తాము పోరాటం చేస్తామని సమాచార హక్కు చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నియమితులయ్యారనే నెపంతో 8,500 మంది పంచాయతీ సెక్రటరీలపై ప్రభుత్వం కక్ష సాధిస్తోంది. ఖిఖిజీవో 91 ప్రకారం వారికి రావాల్సిన రూ. 28,250 బేసిక్ జీతాన్ని, జీవో 60 ద్వారా రూ. 25,250కి తగ్గించి, ప్రతి ఉద్యోగికి నెలకు రూ. 3 వేల నష్టం చేకూర్చారు. ఇది చాలా అన్యాయం.తక్షణమే ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన జీవో 60 ను ఉపసంహరించుకుని, పాత జీవో ప్రకారం వారికి రావాల్సిన జీతాన్ని చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పీలేరు నియోజకవర్గ స. హ. చట్టం అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున కూటమి సర్కార్ ను డిమాండ్ చేశారు. , ప్రభుత్వ జీవో సవరణను ఉపసంహరించుకోకపోతే పంచాయతీ కార్యదర్శులతో కలిసి పోరాటం తప్పదని, అంచలంచెలుగా వివిధ రకాల పోరాటాలను ఉధృతం చేస్తామని పీలేరు నియోజకవర్గ ఖిఖి సమాచార హక్కు చట్టంఖిఖి అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడుగా సోమశేఖర్



**ములకలచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

ములకలచెరువు మండలం రైతు పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా సోమశేఖర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గురువారం స్థానిక రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘ సమావేశం ఏపీఎం మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా సోమశేఖర్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ మండలంలో రైతులకు రైతు ఉత్పత్తి సంఘం ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీలో విత్తనాలు, ఎరువు మందులు, సబ్సిడీ రుణాలను అందించి రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్ప పాల్గొని నూతన రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ కు పూలమాల వేసి అభినందించారు. ఎఫ్ పిఓ అధ్యక్షుడిగా ఎన్నికైన సోమశేఖర్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతు సంఘ సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో ఏపిఎం మధుబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్న కృష్ణ, గాండ్ల రెడ్డప్ప, జహీర్ భాష, భాస్కర్ నాయుడు, వెంకటస్వామి, చాను, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి ఆర్థిక అభివృద్ధిలో సమిష్టి కృషితో మొదటి స్థానం సాధించాం

## శ్రీనిధి డీజీఎం వెంకట ప్రకాష్



**తంబళ్లపల్లె ఏప్రిల్ 9 ప్రభాతవార్త ః**

శ్రీనిధి ఆర్థిక లావాదేవీలలో రాష్ట్రంలోని ఏడు జోనల్ పరిధిలో కడప జోన్ ప్రథమ స్థాయిలో నిలవడానికి అందరి సమిష్టి కృషి ఉందని శ్రీనిధి డీజీఎం వెంకట ప్రకాష్ కొనియాడారు. గురువారం ఆయన ఏజీఎం సంతోష్ కుమార్ తో కలిసి ఐకెపి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని శ్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలపై ఆరా తీసి వంద శాతం రికవరీ సాధించడం పై ఏపిఎం గంగాధర్, శ్రీనిధి మేనేజర్ అమరావతి,సి.సిలు,సంఘమిత్రలను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో శ్రీనిధి ఆర్థిక లావాదేవీలు ఆన్లైన్లో జరుగుతున్నాయని దానికి సంబంధించి సంబంధిత యాప్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుగుతాయన్నారు. దీనివల్ల నిధులు దుర్వినియోగం లేకుండా నేరుగా లబ్ధిదారుల తో ఆర్థిక లావాదేవీలు నడుస్తాయన్నారు.ఈ ఆర్థిక ఏడాదికి అన్నమయ్య జిల్లాకు 508.12 కోట్లు, సత్య సాయి జిల్లాకు 492 కోట్లు, కడప జిల్లాకు 495 కోట్లు శ్రీనిధి నిధుల రుణాల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. తంబళ్లపల్లె సెక్టార్ లోని తంబళ్లపల్లె, పెద్దమండెం, కురబలకోట మండలాలకు 13.36 కోట్లు లక్ష్యంగా ఎంచుకొని నిధులు కేటాయించినట్లు చెప్పారు. శ్రీనిధి రుణాలు పంపిణీలోఈ ఏడాది ఐదు లక్షల వరకు రుణ పంపిణీకి వెసులుబాటు కల్పిస్తున్నామని శ్రీనిధి రుణాలు లబ్ధిదారులు మినీ పరిశ్రమలు, వ్యాపారాలు, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఏపిఎం గంగాధర్ కు సూచించారు. శ్రీనిధి లబ్ధిదారులకు 11 శాతం వడ్డీ తో రుణం ఇవ్వడంతో పాటు ఆ వడ్డీలో రుణాలు పొందిన మండల సమైక్య లకు ప్రోత్సాహక నిధులు చెల్లిస్తున్నామని గతంలో వివోలకు 1.67 చెల్లించినట్లు చెప్పారు. శ్రీనిధి ద్వారా నేటి మహిళా సంఘాలు దినదినాభివృద్ధి చెంది భవిష్యత్తులో శ్రీనిధి ఓ బ్యాంకు ఏర్పాటు చేసుకునే స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శ్రీనిధి నిధుల ఆర్థిక లావాదేవీలలో ఐకెపి ఇస్తున్న సహకారం రెట్టింపు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధి సాధనలో కృషి చేయాలని సూచించారు. శ్రీనిధి రుణాలు పొందిన లబ్ధిదారులు నిధులు ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించుకుని సకాలంలో తిరిగి చెల్లించి మీ కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగడానికి ముందుకు రావాలన్నారు. వారి వెంట సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, వివో సభ్యులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపే శాశ్వత పరిష్కారం



**కురబలకోట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

జల సంరక్షణ, భూగర్భజలాల క్షీణత, కరవు పరిస్థితులపై గురువారం తెట్టు సచివాలయం లో గ్రామ సభ నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ గంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఒట్టికొండ రెడ్డిశేఖర్ మాట్లాడుతూ, జల సంరక్షణపై ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందించారు. అయితే వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ప్రభావం చూపుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతం తరచూ కరువు కాటకాలను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రఖ్యాత పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌కు ఈ ప్రాంతం నుంచే తాగునీటి సరఫరా జరుగుతోందని, దీనికోసం అధిక లోతుల్లో బోర్లు వేయడం వల్ల భూగర్భజలాలు వేగంగా పడిపోతున్నాయని తెలిపారు. ఫలితంగా రైతుల పంటపొలాలు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయని స్పష్టం చేశారు. అదేవిధంగా సమీపంలో ఉన్న ప్రముఖ రిషివ్యాలీ పాఠశాల కూడా గతంలో తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇది ఈ ప్రాంతంలో నీటి సమస్య ఎంత తీవ్రంగా ఉందో సూచిస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కరవు నివారణకు శాశ్వత పరిష్కారంగా హంద్రీ–నీవా జలాల వినియోగమే మార్గమని స్పష్టం చేశారు. తెట్టు ప్రాంతంలో స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి, హంద్రీ–నీవా కాలువ నుంచి పంపింగ్ ద్వారా నీటిని నిల్వ చేస్తే భూగర్భజలాల స్థాయి పెరిగి, వ్యవసాయం పునరుజ్జీవనం పొందుతుందని అభిప్రాయపడ్డారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, తెట్టు ప్రాంతాన్ని శాశ్వతంగా కరవురహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. గ్రామసభలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సాయినాథ్, ఎంపీడీవో, గ్రామ ప్రత్యేకాధికారి గంగయ్య, ఏపీవో సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రామప్ప నాయుడు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ పై అసత్య ఆరోపణలు చేసిన రాధాకృష్ణపై చర్యలు తీసుకోండి

వైకాపా నాయకులు పోలీసులు ఫిర్యాదు.



**తంబళ్లపల్లె ఏప్రిల్ 9 ప్రభాతవార్త ః**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఏబీఎన్ ఛానల్‌లో అసత్య ఆరోపణలు చేసిన ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలని వైకాపా నాయకులు గురువారం ఎస్సై టి అనిల్ కుమార్ లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఉదయం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ఆధ్వర్యంలో నాయకులు ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసిన నిరాధార అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. జర్నలిజం ప్రమాణాలకు విరుద్ధంగా వ్యక్తిత్వాన్ని హరించి ఉద్దేశపూర్వకంగా అవమాన పరిచే విధంగా వీకెండ్ కామెంట్స్ లో రాధాకృష్ణ ప్రజలను పక్క దోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా మహిళలను ఓ వస్తువుగా వారి వ్యక్తిత్వం, గౌరవం సామాజిక స్థాయిని దిగజార్చే విధంగా వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు జర్నలిజానికి నిదర్శనం అన్నారు. వైకాపా కార్యకర్తలను బుద్ధిలేని వారిగా పిచ్చి వాళ్ల సమూహంగా అభివర్ణించడం హేయమైనా చర్యగా దుయ్యబట్టారు. మా నాయకుడు జగన్ తో పాటు పార్టీని మహిళలను కించపరిచే విధంగా డిబేట్లో మాట్లాడిన ఏబీఎన్ ఎండి రాధాకృష్ణ, ఎడిటర్, సంబంధిత సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమిషన్ చైర్మన్ ను కలిసిన ప్రజా సంఘాల నాయకులు



**పీలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ చైర్మన్ జవహర్ తిరుపతి జిల్లా పర్యటన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పీలేరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాయకులు కమిషన్ చైర్మన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో ముద్దాయిలకు ముందస్తుగా 41 నోటీసులు జారీ చేసి, అరెస్టులు చేయడం లేదని ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో రాజకీయ నాయకులు ప్రమేయంతో ముద్దాయిలపై కేసులు నమోదు చేయడంలో పోలీస్ శాఖ జాప్యం వహించడం, పలు కేసుల్లో డీఎస్పీ విచారణ అనంతరం కూడా నెలలు గడుస్తున్నా ఎఫ్ఐఆర్ లలో ముద్దాయిల పేర్లను నమోదు చేయకుండా కాలయాపన చేస్తూ, అట్రాసిటీ కేసులను నీరు కారుస్తున్నారని అట్రాసిటీ చట్టం నిర్వీర్యం కాకుండా పటిష్టంగా అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నడిమి కండ్రిగ సుధాకర్ బాబు, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

## పీలేరు తహశీల్దారు శివకుమార్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దారు శివకుమార్

**పీలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

భారతదేశంలో 2026 సంవత్సరానికి చేపట్టిన జనగణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పారదర్శకంగా చేపట్టాలని పీలేరు తహశీల్దారు శివకుమార్ తెలిపారు. గురువారం స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీలేరు మండలంలో జనగణన చేపట్టనున్న సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ జనగణన ప్రక్రియ అధికారికంగా 2026 ఏప్రిల్ 1 నుండి ప్రారంభమైందని అన్నారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటలైజేషన్ జరుగుతోందని, ఇది దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన అని, ఈ ప్రక్రియ రెండు ప్రధాన దశల్లో జరుగుతుందని చెప్పారు. మొదటి దశ 2026 ఏప్రిల్ సెప్టెంబర్ మధ్య కాలంలో ఇళ్ల గణన జరుగుతుందని ఆయన తెలిపారు. రెండో దశ ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, ఇందులో జనాభా లెక్కింపు ఉంటుందని, ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే సదుపాయం ఉంటుందని ఆయన అన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఖిజనగణన యాప్ అందుబాటులో ఉందని తెలియజేశారు. ఈసారి జనాభా లెక్కల్లో మొట్టమొదటిసారిగా కుల గణన కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. మొదటి దశలో గృహ గణన కోసం కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నలతో కూడిన గెజిట్‌ను విడుదల చేసిందని, ఇందులో ఇంటి వివరాలతో పాటు ఇంటర్నెట్, వాహనాలు, గ్యాస్ కనెక్షన్ వంటి వివరాలు సేకరిస్తారన్నారు. ప్రజల సౌకర్యార్థం పోర్టల్, యాప్ 16 భాషల్లో అందుబాటులో ఉంటాయని తహశీల్దారు తెలియజేశారు. ఈసారి జనాభా గణన పూర్తిగా డిజిటల్ రూపంలో చేయడానికి కేంద్రం కసరత్తు చేస్తోందని ఆయన తెలిపారు. ఈ తప్పులు తడకలుగా లేకుండా పక్కాగా జనగణన చేయాల్సి ఉంటుందని తహసిల్దార్ సూచించారు. దశలో గృహ గణన కోసం కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నలతో కూడిన గెజిట్‌ను విడుదల చేసింది. ఇందులో ఇంటి వివరాలతో పాటు ఇంటర్నెట్, వాహనాలు, గ్యాస్ కనెక్షన్ వంటి వివరాలు సేకరిస్తారన్నారు. ప్రజల సౌకర్యార్థం పోర్టల్, యాప్ 16 భాషల్లో అందుబాటులో ఉన్నాయని తహశీల్దారు తెలిపారు.

# సీప్ స్వర్ణోత్సవాల్లో రాయచోటి పూర్వ విద్యార్థులు



**రాయచోటి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని సెంటర్ ఫర్ సౌత్ ఈస్ట్ ఏసియన్ అండ్ పసిఫిక్ స్టడీస్ (సీప్) స్వర్ణోత్సవ వేడుకలలో రాయచోటికి చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, మోటకట్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజలు ఈనెల 6 నుండి 8 వరకు జరిగిన అంతర్జాతీయ సెమినార్ చివరి రోజున హాజరయ్యారు. 1991-1993 బ్యాచ్ పూర్వ విద్యార్థులుగా సెంటర్‌తో తమకున్న అనుబంధాలను పంచుకున్నారు. సీప్ విభాగం అంచలంచలుగా ఎదుగుతూ దేశంలో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు వూక రమేష్ బాబు, విభాగ మాజీ సంచాలకులు ఆచార్య రాజారెడ్డి, మునిరత్నంరెడ్డి, జయచంద్రారెడ్డి, ఆచార్యులు విజయ్ కుమార్ రెడ్డి, ప్రయాగ, పద్మజ, తిమ్మప్ప పరిశోధక విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర పై ఆర్డీవోకు గ్రూపు లీడర్ ఫిర్యాదు



**పీలేరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం జర్రావారిపల్లి లో గంగ రీచార్జ్ గ్రూప్‌లో సంఘమిత్రగా పనిచేస్తున్న సంఘమిత్ర మరియు వెలుగు సిసి రెడ్డప్పలు కలిసి లక్షల రూపాయలు ద్వాక్రా మహిళల సొమ్ము కాజేశారని ఆరు కాలము కష్టపడి గ్రూపులలో కట్టిన డబ్బులు బ్యాంకులలో జమ చేయకుండా తమ సొంత ఖాతాలకు మళ్ళించుకున్నారని జర్రావారిపల్లికి చెందిన గ్రూపు సమైక్య మహిళ ఫిర్యాదు చేశారు . ఏపీఎం ను దర్యాప్తు చేసి మహిళలకు న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎస్.యూ.ఐ కృషి

ఘనంగా ఎన్.ఎస్.యూ.ఐ ఆవిర్భావ దినోత్సవం



**పీలేరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యూ.ఐ) విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ తెలిపారు. గురువారం ఎన్.ఎస్.యూ.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పీలేరు పట్టణంలో జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎన్.ఎస్.యూ.ఐ సమర్థవంతంగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో ముందుకు సాగుతుందని అన్నారు. విద్యార్థులకు రక్షణ కవచంలా ఉండి వారి హక్కుల కోసం పోరాడుతుందని తెలిపారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజులు చెల్లించలేకపోయినా, సర్టిఫికెట్లు ఇవ్వకపోయినా, స్కాలర్షిప్ మరియు రీయింబర్స్మెంట్ రాకపోయినా అలాగే విద్యార్థులకు ఏ సమస్యల వచ్చిన ఎన్.ఎస్.యూ.ఐ స్పందించి పరిష్కారం చూపిస్తుందని చెప్పారు.విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా నిరంతరం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయి, హరీష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కోసువారిపల్లి వారపు సంతతో రూ 86 వేల ఆదాయం

కార్యదర్శి శ్రీనివాసరావు



**తంబళ్లపల్లె ఏప్రిల్ 9 ప్రభాతవార్త ః**

మండలంలోని కోసువారిపల్లి పంచాయతీ వారపు సంత వేలం పాటల ద్వారా పంచాయితీకి రూ 86100 వేల ఆదాయం లభించినట్లు కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో మారుతీ కుమార్ ఆధ్వర్యంలో సచివాలయంలో జరిగిన వేలం పాటల్లో టి హరి ప్రసాద్ రెడ్డి రూ 86100కు వారపు సంత గేటును సొంతం చేసుకున్నారు. ఈ నిధులను పంచాయతీ అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ కార్యదర్శిని ఆదేశించారు. ఈ వేలం పాటల్లో బేరిపల్లి శ్రీనివాసులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాటదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీఐ



**రామసముద్రం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

రామసముద్రం మండల పోలీస్ స్టేషన్ ను గురువారం మదనపల్లి రూరల్ సీఐ రవి నాయక్ సందర్శించారు. పోలీస్ కార్యాలయంలో పలు కేసుల రికార్డ్ లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్రదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే 1035 జరిమానా విధిస్తామని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లి దండ్రులు పై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎవ్వరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సకాలంలో దగ్గరలో ఉన్నా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించాలని, కేంద్రంప్రభుత్వం ఈ మధ్యనే జీవో మంజూరు చేశారని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తే ప్రభుత్వం వారికి ప్రోత్సాకాలు అందించడం జరుగుతుందని ఎక్కువ సార్లు కాపాడిన వ్యక్తులకు అవార్డ్ తో సత్కరించడం జరుగుతుందన్నారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షల ముగిసిన నేపథ్యంలో తల్లి దండ్రులు పిల్లలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలనిపిల్లలు చెరువులు బావులు దగ్గరకి ఈతకొట్టడానికి వెళ్ళే ముందు జాగ్రత్తగా ఉండాలని పిల్లలకు చెప్పాలని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల్లో లోతుగా గుంతలు పెట్టారనివాటి లోతుతెలుసుకోవాలని తండ్రులు పిల్లలని ఈతకి తీసికెళ్ళాలన్నారు, ముఖ్యం గా సైబర్ నేరగాళ్ల వలలో పడకండి వారి చెప్పే మాటలకు మోసపోకండి జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు అకౌంట్ నంబర్, ఓటిపి చెప్పండి అని అడుగుతారు మీరు చెప్పకండి, మీకు ఏమైనా సందేహం వస్తే పోలీస్ లు సంప్రదించండన్నారు.

# పరిసరాలా శుభ్రత ఆరోగ్య భద్రత

**బద్వేల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త;**

పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని, జిల్లా మలేరియా అధికారి మనోరమ అన్నారు. మండలంలోని ఏఆర్‌పురంలో గురువారం జిల్లా మలేరియా అధికారి విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు ఇంటింటి లార్వా, ఫీవర్ సర్వేలో పాల్గొన్నారు. సిహెచ్‌ఓ శిరీషను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దోమ ద్వారా చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వస్తాయన్నారు. దోమలను లార్వాదశలోనే అంతం చేయాలన్నారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించి, ఇంటిలో ఉన్న నిల్వ నీటిని తొలగించి, పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటం వలన ఉదయం 10 కే పనులను ముగించుకుని, తిరిగి సాయంత్రం 5 గంటలకు బయటకు పోవాలన్నారు. ఓఆర్ఎస్, మజ్జిగ, టెంకాయ నీళ్లు తీసుకొని వేసవిలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఏమాలజిస్ట్ ఖాజా మేధాన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ, వైద్య సిబ్బంది వీరి జనార్ధన్‌రావు, శ్రీరామయ్య వెంకటసుబ్బయ్య, సిహెచ్‌ఓ శిరీష, ఆశ ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉంటూ

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

**తొండూరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**



మండల కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ళ సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని తాసిల్దార్ జి.బి మధురవాణి అన్నారు. తొండూరు మండల తహసిల్దార్గా జిబి మధురవాణి కలసపాడు నుండి తొండూరు తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కార మార్గం చూపేందుకు కృషి చేస్తానని అలాగే రెవెన్యూ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పై అధికారులకు తెలియజేసి సమస్యకు పరిష్కారం చెప్పే విధంగా చేస్తామన్నారు. అలాగే భూవివాదాలు దూరంగా ఉండి పరిష్కరించుకోవాలని అన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే చుట్టుపక్క గ్రామాల ప్రజలకు వారి యొక్క సమస్యలపై పరిష్కరించి వాటిని పరిష్కరించే దిశగా ఎల్లవేళలా కృషి చేస్తానని విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

# ఇనుమురేటర్లకు శిక్షణ తరగతులు



**సుండుపల్లి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు 2026,27 భారతదేశ ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన పై సుండుపల్లె, వీరబల్లి మండలాలకు కలిపి 4 బ్యాచులుగా చేసి మొదటి బ్యాచ్ ఎన్యుమరేటర్లకు శిక్షణా తరగతులను మండల తాసిల్దార్ లక్ష్మమ్మ 9 వ తేది ప్రారంభించారు ఈ సందర్భంగా కడప నుండి శిక్షణ తరగతులను నిర్వహించుటకు గాను రీసోర్స్ పరసన్స్ గా సన్నావుల, జమీల్ ఎన్యూమరేటర్లకు జనగణన ఇండ్ల గణన గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ గ్రామములోనికి వెళ్లి స్త్రీ పురుషులు పిల్లలను కుటుంబంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని క్రమం తప్పకుండా గుర్తించాలన్నారు మరియు తాత్కాలికముగా ఎక్కడికైనా బ్రతుకుదురు కోసం వలస వెళ్లినటువంటి వారిని కూడా గుర్తించి జనగణన చేపట్టాలన్నారు.ఈ భారత దేశ జనగణన పారదర్శకంగా జరగాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ రెడ్డి,ఎ ఎస్ ఒ రమేష్ రాజు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి,ఆ గ్రామాలకు సంబంధించి విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, విఆర్ఎలు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణ కొరకు

# హెచ్పీవీ వ్యాక్సిన్



**తొండూరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త;**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు డాక్టర్ గవాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ గురుకులం నకు చెందిన 40 మంది విద్యార్థినులకు గర్భాశయముఖద్వార క్యాన్సర్ నివారణ కొరకు HPV వ్యాక్సిన్ వేశారు. క్యాన్సర్ నివారణ గురించి అవగాహన కలిగించారు.అలాగే ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమము నిర్వహించి 22మంది గర్భవతులకు పరీక్షలు, సేవలు అందించారు.పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా గర్భం ధరించనప్పటి నుండి బిడ్డ 2 సంవత్సరముల వయస్సు వరకు 1000రోజులలో తీసుకోవాల్సిన పోషకాహారం దాని యొక్క ప్రాధాన్యతను అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమాలలో డాక్టర్ నహీద కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, అంగన్వాడీ పర్యవేక్షకురాలు వసంత, సామాజిక ఆరోగ్య అధికారిని ప్రసన్న, ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరీ, సుబ్బలక్ష్మమ్మ, అశ్విని, సహనాజ్,అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ 19వ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**సిద్దవటం ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన సిద్దవటంలోని బీసీ బాలుర వసతి గృహ ఆవరణంలో గురువారం ఉపాధి హామీ పనులకు సంబంధించి 19వ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించినట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేషారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలో 2024 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు 18 గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పనులు జరిగాయన్నారు. ఆయా పనులకు సంబంధించి ఈ ఏడాది మార్చి 2వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ జరిగిందన్నారు. అయితే ఉపాధి పనులు అయిన ఫారం ఫాండ్స్, దకొంటు పనులు, ఖండిత ఖండకాలు, మినీ గోకులాల షెడ్లు, పండ్ల తోటల పెంపకాల పనులకు గాను రూ. 4 కోట్ల 64 లక్షలు నిధులను, పంచాయతీ రాజ్ పనులైన సీసీ రోడ్లు, సచివాలయం భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు, అంగన్వాడీ భవనాలు సంబంధించి రూ. 14 లక్షల 46 వేల నిధులు, ఫారెస్ట్ పనులు అయిన నర్సరీ పెంపకానికి రూ. 44 లక్షల 26 వేలు చొప్పున మొత్తం రూ. 5 కోట్ల 22 లక్షల 72 వేలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అయితే పనుల్లో కొన్ని అవకతవకలు జరిగాయన్నారు. అందుకు సంబంధించి రూ. 7,122 రికవరీ చేశామని చెప్పారు. సిద్దవటం మండలంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి టీమ్ చాలా బాగుందని డ్వామా పిడి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిణి జుబేదా బేగం, డ్వామా అడిషనల్ పిడి రామలింగారెడ్డి, ఇరిగేషన్ ఏఈ వేణుగోపాల్, హౌసింగ్ ఏఈ చెన్నయ్య, ఫారెస్ట్ ఏబీఓ హైమావతి, ఉపాధి ఏపీఓ నరసింహులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శిరీష, ఎస్.ఆర్.పి నాగరాజు, డిఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.



# వార్త కథనానికి స్పందన

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

'మానవత్వంతో మా జీవనాదారాన్ని కాపాడండి కలెక్టరు సారూ' అనే శీర్షికన జనవరి నెల 29వ తేదీ ప్రచురితమైన వార్తకు తహసీల్దారు గంగయ్య స్పందించారు. రెవెన్యూ అధికారి, నంగనూరుపల్లె మరియు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ రూరల్ పోలీస్ సిబ్బంది, మూగజీవాలు బయటకు రాకుండా బండలు వేసిన రస్తాను గురువారం పరిశీలించి బండలను తొలగించడం జరిగింది. నంగనూరుపల్లె మేకల పెద్దనాగయ్య ఆయన తండ్రి చిన్న వెంకటసుబ్బయ్యల సమస్యను పరిష్కరించడం జరిగిందది. స్థలం కోసం ఎవరైనా అడ్డుపడినా లేదా ఆక్రమించిన వారిపై క్రూయాలిటీ ఆఫ్ అనిమల్‌యాక్ట్ మరియు రూల్స్ మేరకు చట్టపరమైన చర్యలు తతీసుకోవడం జరుగుతుందన్నారు.

# పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు

**మైదుకూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

వైయస్ఆర్‌సీపీ మనోభావాలను దెబ్బతీసేలా, మహిళలను అవమానించేలా తప్పుడు మరియు దురుద్దేశపూరిత వార్తలు ప్రచురించిన ఓ ఛానల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి వైయస్ఆర్‌సీపీ నాయకులు పట్టణ అర్బన్ సి.ఐ రమణారెడ్డికి ఫిర్యాదు చేస్తూ డిమాండ్ చేశారు. అనంతరం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ, మహిళల గౌరవాన్ని దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా, మండల, నియోజకవర్గ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మండల, పట్టణ కన్వీనర్లు జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్





**బద్వేలు అర్బన్ ఏప్రిల్ 09 : ప్రభాతవార్త :**

పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ముందు భాగాన ఆరవ సంవత్సరం ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షులు లాయం యోగయ్య సూచనల మేరకు ఎస్ఎస్సి 1983 84 బ్యాచ్ మిత్రులందరికీ హాజరై నారు మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి హెడ్మాస్టర్ గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి చేతుల మీదుగా మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ కమిషనర్ వాక మల్ల వెంకట నరసింహారెడ్డి జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో పేద ప్రజలకు పాదచారులకు చిరు వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే స్థలంలో ఫ్రెండ్స్ సేవా సంఘం వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు, గత ఐదు సంవత్సరాల నుండి పాఠశాల ముందు భాగాన మిత్రులందరికీ సేవలందిస్తూ చలివేంద్రాన్ని నిర్వహిస్తూ గతంలో మజ్జిగ మంచినీరు సంగటి కార్యక్రమాలను కొనసాగించినందుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గంగసాని సాంబశివారెడ్డి, చలివేంద్రం నిర్వాహకులు గంటా రాజశేఖర్,ఆయుబ్ ఖాన్, ఊరుబిండి జయరాం రెడ్డి, జెపి రవికుమార్ కార్యవర్గ అబ్దుల్ సత్తార్, మోడెం బాలయ్య, బింగిమల్ల సుబ్రహ్మణ్యం, ఎం చంద్రశేఖర్ టి. సుబ్బారావు, బోవిల్ల రామచంద్ర రెడ్డి, పాపుదిప్పు మురళీకృష్ణారెడ్డి, కొర్రపాటి శ్రీనివాసులు,ఏసి సుబ్బారెడ్డి, ఎం సుబ్బారావు, ఒలేటి శంకరయ్య, వేల్పుల నరసింహులు, ఖాజా అహ్మద్, షేక్ మస్తాన్, సివి నాగేశ్వరరావు మిత్రులందరూ పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణపై అవగాహన సదస్సు



**ముద్దనూరు,ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని స్థానిక అంగన్వాడి కేంద్రం 1 ఆవరణలో గురువారం శిశువుల పోషణ, పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ, శిశువుల ఎదుగుదలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లలలో సమృద్ధి పోషకాలు లభించడం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన సిడిపిఓ కొండమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు లింగం దిన్నె ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో జనగణనపై శిక్షణ



**ముద్దనూరు,ఏప్రిల్ 09, ప్రభాతవార్త :**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నాడు జన గణన 26,27 సంవత్సరముకు సంబంధించి తొలి దశలో భాగంగా సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లచే, తహసిల్దార్ ఎండి అలీ ఖాన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనగణన విధివిధానాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రల్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్‌గా గంగిరెడ్డిపల్లి వాసి

**బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 09 ప్రభాతవార్త**



మండ్లలలో సోమిరెడ్డిపల్లి పంచాయితీలో గంగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అంకిరెడ్డిపల్లె దున్నపోతుల వీరారెడ్డి చిన్న కుమారుడైన కీర్తిశేషులు అంకిరెడ్డిపల్లె శివరాంరెడ్డి హెడ్ కానిస్టేబుల్ కుమారుడు బాలాజీ రెడ్డి సెంట్రల్ కస్టమ్స్ ఇన్స్పెక్టర్‌గా సెలెక్ట్ కావడంతో వారి బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలాజీ రెడ్డి ఇంటర్ వరకు కోరుకొండ సైనిక్ స్కూల్లో విద్యాభ్యాసం చేశారు.వీరి తండ్రి అయిన శివరాంరెడ్డి ఆరోగ్యం సరిగా లేకపోయినా తమ కుమారుని కోసం బస్సులో కోరుకొండకు వెళ్లి కుమారుని యోగక్షేమాలు తెలుసుకొని వచ్చేవాడని వారి బంధువులు ఆవేదన చెందారు.వారి తండ్రి కష్టపడ్డ ఫలితానికి వీరి కుమారుడికి మంచి పోస్టు రావడం ఎంతో సంతోషంగా ఉందని,అయితే వారి తండ్రి లేకపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన చెందారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎస్ఈ




**దువ్వూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పంచాయతీరాజ్ శాఖలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను పంచాయతీరాజ్ సూపరిండెంట్ ఇంజనీర్ మద్దన్న గురువారం పరిశీలించారు. మండల కేంద్రమైన దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో 40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంకా చేయవలసిన పనులను సక్రమంగా చేయాలని పేర్కొన్నారు. అలాగే బుక్కాయ పల్లె, నెలటూరు, మాసనపల్లె, మూడిళ్ల పల్లె గ్రామాలలో జరుగుతున్న గ్రామ పంచాయతీ భవనాలను పరిశీలించారు. త్వరితగతిన పంచాయతీ భవనాలను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఇటీవల జరిగిన సిమెంట్ రోడ్లను పరిశీలించారు. ఆయన వెంట ఏఈ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడు ప్రారంభం



**చాపాడు. ఏప్రిల్ 9.ప్రభాతవార్త :**

మండలంలోని సిద్ధారెడ్డిపల్లె, సీతారామపురం గ్రామాల యందు గోకులం షెడ్లను గురువారం ప్రారంభోత్సవం చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తెలిపారు. ఈ గోకులంషెడ్లను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో, లబ్ధిదారులు వాటాతో నిర్మాణం చేపట్టినట్లు ఏ.పీ.వో. జగదీశ్వర రెడ్డితెలిపారు. సిద్ధారెడ్డిపల్లి గ్రామంలో దస్తగిరమ్మకు రెండు షెడ్లు, సీతారాంపురం గ్రామం నందు ఆకుల పద్మావతికి చెందిన ఒకషెడ్డును ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు. వై. వెంకటసుబ్బారెడ్డి. ఏపీ.ఎస్ ఐ,డి, సి,డైరెక్టర్ అన్నవరం సుధాకర్ రెడ్డి. కేసీ కెనాల్ ప్రాజెక్టు వైస్ ఛైర్మెన్ గురివిరెడ్డి. మైదుకూరు మార్కెట్‌యార్డ్ కమిటీ వైస్‌చైర్మన్ కందనూరు నాయబ్ రసూల్, హర్షవర్ధనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రా రండి మా కళాశాలలో చేరండి

# అడ్మిషన్‌లు ప్రారంభం

**వేంపల్లి: ఏప్రిల్ 09 ప్రభాతవార్త**

వేముల లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అడ్మిషన్స్ ప్రారంభం అయినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దక్షిణా మూర్తి పేర్కొన్నారు.గురువారం స్థానిక వేముల పంచాయతీ పరిధి లో నీ పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఇంటింటికి వెళ్లి రా రండి మన కళాశాల లో చేరండి అంటూ అడ్మిషన్స్ కోసం ఆ కళాశాల అధ్యాపక బృందం ప్రచారం చేపట్టారు.. కళాశాల లో ఎంపీసీ, బైపీసీ, సీఇ సీ, హెచ్ ఇ సీ, గ్రూప్ లు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలియజేసారు. పదవ తరగతి పాస్ అయినా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.మరిన్ని విషయాలు కోసం ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మస్తానయ్య, సుబ్బారాయుడు, బాలయ్య, భాస్కర, అంజాద్ అలీ, జగన్, సతీష్ రెడ్డి, పుల్లయ్య, బాబీ, తదితరులు పాల్గున్నారు.



# అసత్య ప్రచారాలు మానుకోవాలి

**సిద్ధవటం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త**



టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్‌పై ఆసత్య ప్రచారాలు మానుకోవాలని నియోజకవర్గ టిడిపి మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ పేర్కొన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గురువారం తన నివాసంలో ఆమె మాట్లాడుతూ సీఎం సహాయనిధి బాధితులకు ఇవ్వకుండా టీఎన్ఎస్ఎఫ్ నేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోసం చేశారని కొన్ని సామాజిక మార్గాలలో అసత్య ప్రచారాలు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. సియం రిలీఫ్ ఫండ్ బాధితులు మీడియా ముందుకు వచ్చి ఎలాంటి మోసాలు జరగలేదని చెప్పారు. అయినప్పటికీ కొంతమంది అల్లరి మూకలు వేణు పై ఆరోపణలు చేయడం సబబు కాదని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి రాజకీయంగా ఎదుగుదలను చూడలేక కొంతమంది టిడిపిలో ఉంటూ రాజకీయాలు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని పల్లె ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు, తాగునీటి సమస్య నమస్కారం అవుతున్నాయని ఇప్పటికైనా వేణు పై అసత్య ప్రచారాలు మానుకోవాలి లేకపోతే చట్టపరమైన చర్యలకు సిద్ధమన్నారు.

# గర్భవతులకు వైద్య పరీక్షలు

**దువ్వూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమం కింద 36 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. వీరిలో 17 మంది గర్భవతులు హైరిస్క్ కాన్పు అయ్యే విధంగా గుర్తించామని అందువల్ల స్కానింగ్, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు అందజేశారు. గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్వాడి సెంటర్లలో అందజేసే వివిధ రకాల కాయగూరలను అలాగే చిక్కీలను వాడాలని పేర్కొన్నారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు అయి ప్రభుత్వం అందజేసే జననీ సురక్ష, ప్రధానమంత్రి మాతృత్వ యోజన, శిశు సంరక్షణ పథకాలలో లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విజయ కుమారి, రాజగోపాల్, రవికుమార్, శివగంగ రాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎమ్మార్పీఎస్

# కార్యకర్తల సమావేశం

**దువ్వూరు, ఏప్రిల్ 09, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునః నిర్మాణానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం, నియోజకవర్గం, జిల్లా ఇన్చార్జ్ లను నియమించడం తదితర కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో చర్మకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు నాగభూషణం, ఎల్లయ్య, బాల లక్ష్మయ్య, కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా కార్యద ర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 8వ పోషణ పక్వాడ కార్యక్రమం

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**

పీహెచ్‌సీ నందు గురువారం 8వ పోషణ పక్వాడ కార్యక్రమం వెయ్యి రోజుల ప్రణాళిక గురించి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డా.కె.వెంకట రాంప్రసాద్ గర్భవతులకు వెయ్యి రోజుల సంరక్షణ మరియు హెల్త్ చెకప్‌ల గురించి వివరించారు. పిల్లలకు మొబైల్‌ఫోన్లు, టీవీకి తల్లిదండ్రులు దూరంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 23వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

